**Eenadu**

# భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టండి: ఆర్.కృష్ణయ్య

కొత్త జిల్లాల ఏర్పాటు దృష్ట్యా తెలంగాణ రాష్ట్రంలో భారీఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయ నకు లేఖ రాశారు. ఇప్పటికే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలున్నాయని, కొత్త జిల్లా లకు ఉద్యోగుల సేవలు అవసరమన్నారు. రాష్ట్రంలో వెంటనే 35 వేల ఉద్యో గుల నియామకాలు చేపట్టాలని ఆయన కోరారు. విశ్రాంత ఉద్యోగులు, అధి కారులను ప్రభుత్వ శాఖల్లో కొనసాగించరాదని, సలహాదారులుగా పనిచేస్తున్న వారిని ఆ పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.